AglaSem Careers

APSET 2014 Question Paper Economics

| SUBJECT CODE | SUBJECT | PAPER |
|---|---|---|
| A-05-02 | ECONOMICS | II |

| HALL TICKET NUMBER | QUESTION BOOKLET NUMBER |
|---|---|
| | 500992 |

| OMR SHEET NUMBER |
|---|
| |

| DURATION | MAXIMUM MARKS | NUMBER OF PAGES | NUMBER OF QUESTIONS |
|---|---|---|---|
| 1 HOUR 15 MINUTES | 100 | 24 | 50 |

This is to certify that, the entries made in the above portion are correctly written and verified.

**Candidate's Signature** **Name and Signature of Invigilator**

## Instructions for the Candidates

1. Write your Hall Ticket Number in the space provided on the top of this page.
2. This paper consists of fifty multiple-choice type of questions.
3. At the commencement of examination, the question booklet will be given to you. In the first 5 minutes, you are requested **to open the booklet and compulsorily examine it as below**:
   (i) To have access to the Question Booklet, tear off the paper seal on the edge of this cover page. Do not accept a booklet without sticker-seal and do not accept an open booklet.
   (ii) **Tally the number of pages and number of questions in the booklet with the information printed on the cover page. Faulty booklets due to pages/questions missing or duplicate or not in serial order or any other discrepancy should be got replaced immediately by a correct booklet from the invigilator within the period of 5 minutes. Afterwards, neither the Question Booklet will be replaced nor any extra time will be given.**
   (iii) After this verification is over, the Test Booklet Number should be entered in the OMR Sheet and the OMR Sheet Number should be entered on this Test Booklet.
4. Each item has four alternative responses marked (A), (B), (C) and (D). You have to darken the circle as indicated below on the correct response against each item.
   **Example**: (A) (B) ● (D)
   where (C) is the correct response.
5. Your responses to the items are to be indicated in the **OMR Answer Sheet given to you.** If you mark at any place other than in the circle in the Answer Sheet, it will not be evaluated.
6. Read instructions given inside carefully.
7. Rough Work is to be done in the end of this booklet.
8. If you write your name or put any mark on any part of the OMR Answer Sheet, except for the space allotted for the relevant entries, which may disclose your identity, you will render yourself liable to disqualification.
9. **The candidate must handover the OMR Answer Sheet to the invigilators at the end of the examination compulsorily** and must not carry it with you outside the Examination Hall. The candidate is allowed to take away the carbon copy of OMR Sheet and used Question paper booklet at the end of the examination.
10. **Use only Blue/Black Ball point pen.**
11. **Use of any calculator or log table etc., is prohibited.**
12. **There is no negative marks for incorrect answers.**

## అభ్యర్థులకు సూచనలు

1. ఈ పుట పై భాగంలో ఇవ్వబడిన స్థలంలో మీ హాల్ టికెట్ నంబరు రాయండి.
2. ఈ ప్రశ్న పత్రము యాభై బహుళైచ్ఛిక ప్రశ్నలను కలిగి ఉంది.
3. పరీక్ష ప్రారంభమున ఈ ప్రశ్నాపత్రము మీకు ఇవ్వబడుతుంది. మొదటి ఐదు నిమిషములలో <u>ఈ ప్రశ్నాపత్రమును తెరిచి క్రింద తెలిపిన అంశాలను తప్పనిసరిగా సరిచూసుకోండి.</u>
   (i) ఈ ప్రశ్న పత్రమును చూడడానికి కవర్‌పేజి అంచున ఉన్న కాగితపు సీలును చించండి. స్టిక్కర్ సీలులేని మరియు ఇదివరకే తెరిచి ఉన్న ప్రశ్నాపత్రమును మీరు అంగీకరించవద్దు.
   (ii) కవరు పేజి పై ముద్రించిన సమాచారం ప్రకారం ఈ ప్రశ్నపత్రములోని పేజీల సంఖ్యను మరియు ప్రశ్నల సంఖ్యను సరిచూసుకోండి. పేజీల సంఖ్యకు సంబంధించి గానీ లేదా సూచించిన సంఖ్యలో ప్రశ్నలు లేకపోవుట లేదా నిజప్రతి కాకపోవుట లేదా ప్రశ్నలు క్రమపద్ధతిలో లేకపోవుట లేదా ఏవైనా తేడాలుండుట వంటి దోషపూరితమైన ప్రశ్న పత్రాన్ని వెంటనే మొదటి ఐదు నిమిషాల్లో పరీక్షా పర్యవేక్షకునికి తిరిగి ఇచ్చివేసి దానికి బదులుగా సరిగ్గా ఉన్న ప్రశ్నపత్రాన్ని తీసుకోండి. తదనంతరం ప్రశ్నపత్రము మార్చబడదు అదనపు సమయం ఇవ్వబడదు.
   (iii) పై విధంగా సరిచూసుకొన్న తర్వాత ప్రశ్నాపత్రం సంఖ్యను OMR పత్రము పై అదేవిధంగా OMR పత్రము సంఖ్యను ఈ ప్రశ్నాపత్రము పై నిర్దిష్టస్థలంలో రాయవలెను.
4. ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ ప్రతిస్పందనలు (A), (B), (C) మరియు (D) లుగా ఇవ్వబడ్డాయి. ప్రతిప్రశ్నకు సరైన ప్రతిస్పందనను ఎన్నుకొని క్రింద తెలిపిన విధంగా OMR పత్రములో ప్రతి ప్రశ్నా సంఖ్యకు ఇవ్వబడిన నాలుగు వృత్తాల్లో సరైన ప్రతిస్పందనను సూచించే వృత్తాన్ని బాల్ పాయింట్ పెన్‌తో క్రింద తెలిపిన విధంగా పూరించాలి.
   ఉదాహరణ : (A) (B) ● (D)
   (C) సరైన ప్రతిస్పందన అయితే
5. ప్రశ్నలకు ప్రతిస్పందనలను ఈ ప్రశ్నపత్రముతో ఇవ్వబడిన OMR పత్రము పైన ఇవ్వబడిన వృత్తాల్లోనే పూరించి గుర్తించాలి. అలాకాక సమాధాన పత్రంపై వేరొక చోట గుర్తిస్తే మీ ప్రతిస్పందన మూల్యాంకనం చేయబడదు.
6. ప్రశ్న పత్రము లోపల ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.
7. చిత్తుపని ప్రశ్నపత్రము చివర ఇచ్చిన ఖాళీస్థలములో చేయాలి.
8. OMR పత్రము పై నిర్ణీత స్థలంలో సూచించవలసిన వివరాలు తప్పించి ఇతర స్థలంలో మీ గుర్తింపును తెలిపే విధంగా మీ పేరు రాయడం గానీ లేదా ఇతర చిహ్నాలను పెట్టడం గానీ చేసినట్లయితే మీ అనర్హతకు మీరే బాధ్యులవుతారు.
9. పరీక్ష పూర్తయిన తర్వాత మీ **OMR** పత్రాన్ని తప్పనిసరిగా పరీక్ష పర్యవేక్షకుడికి ఇవ్వాలి. వాటిని పరీక్ష గది బయటకు తీసుకువెళ్లకూడదు. పరీక్ష పూర్తయిన తరువాత అభ్యర్థులు ప్రశ్న పత్రాన్ని, OMR పత్రం యొక్క కార్బన్ కాపీని తీసుకువెళ్లవచ్చు.
10. నీలి/నల్ల రంగు బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి.
11. లాగరిథమ్ టేబుల్స్, క్యాలిక్యులేటర్‌లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలగునవి పరీక్షగదిలో ఉపయోగించడం నిషేధం.
12. తప్పు సమాధానాలకు మార్కుల తగ్గింపు లేదు.

www.careers.aglasem.com

AglaSem Careers

# ECONOMICS

## అర్థికశాస్త్రము

## Paper – II

## పేపర్ – II

1. The economic rent earned by any factor will be the highest if its elasticity of supply is
   - (A) Equal to one
   - (B) More than one
   - (C) Zero
   - (D) Infinity

2. The circumstance in which the consumption expenditure of individuals does not decline with the decline in their income level is called
   - (A) Ratchet Effect
   - (B) Income Effect
   - (C) Spread Effect
   - (D) Price Effect

3. Among the following accelerator is the ratio between
   - (A) Induced investment and autonomous investment
   - (B) Induced investment and initial change in consumption expenditure
   - (C) Change in income and an initial change in investment
   - (D) Change in income and an initial change in consumption expenditure

4. According to Ricardo's growth theory stationary state is caused by
   - (A) Investment in Agriculture on inferior land
   - (B) Low wages
   - (C) Investment in manufacturing sector
   - (D) Low share of rent of landlords

www.careers.aglasem.com

1. ఏ ఉత్పత్తి కారకమైనా ఆర్జించే ఆర్థిక భాటకము అత్యధికముగా ఉండవలెనన్న దాని సరఫరా వ్యాకోచము ఏ విధంగా ఉండవలెను ?
   - (A) ఒకటికి సమానము
   - (B) ఒకటి కన్నా ఎక్కువ
   - (C) శూన్యము
   - (D) అనంతము

2. వ్యక్తుల యొక్క ఆదాయ స్థాయి తగ్గుచున్నప్పటికీ వారి వినియోగ వ్యయము తగ్గకపోవు పరిస్థితిని ఏ ప్రభావంగా పేర్కొంటారు ?
   - (A) రాచెట్ ప్రభావము
   - (B) ఆదాయ ప్రభావము
   - (C) విస్తరణ ప్రభావము
   - (D) ధర ప్రభావము

3. క్రింది వానిలో వేగత్వరణము ఏ రెండు చలాంకాల మధ్య నిష్పత్తిగా చెప్పవచ్చు ?
   - (A) ప్రేరిత మరియు స్వయం ప్రేరిత పెట్టుబడులు
   - (B) ప్రేరిత పెట్టుబడి మరియు ప్రారంభ దశలో వినియోగ వ్యయ మార్పులు
   - (C) ఆదాయములో మార్పు మరియు ప్రారంభ దశలో పెట్టుబడిలోని మార్పు
   - (D) ఆదాయములో మార్పు మరియు ప్రారంభ దశలోని వినియోగ వ్యయములో మార్పు

4. రికార్డో వృద్ధి సిద్ధాంత ప్రకారము స్తబ్ధ స్థితి ఏ కారణము వలన ఏర్పడును ?
   - (A) నాసిరకం భూములపై పెట్టుబడి పెట్టుట
   - (B) తక్కువ వేతనము
   - (C) తయారీ రంగంలో పెట్టుబడి పెట్టుట
   - (D) భూస్వాములకు భాటకము వాటా తక్కువగా ఉండటం

**5.** Which of the following is an example of positive externality in consumption ?
- (A) Vaccination of a person with contagious disease
- (B) Smoking cigarette in a bus
- (C) Construction of a new highway
- (D) Smoke from a chemical factory

**6.** Identify the four canons of taxation advocated by Adam Smith from the following :
- (A) Equality, productivity, certainty, convenience
- (B) Equality, certainty, convenience, economy
- (C) Equality, certainty, simplicity, elasticity
- (D) Equality, elasticity, certainty, diversity

**7.** Technological Gap theory is proposed by
- (A) Karvis
- (B) Linder
- (C) Posner
- (D) Vernon

**8.** The standard deviation of the sampling distribution of means is known as
- (A) Standard Error
- (B) Sampling Error
- (C) Specification Error
- (D) Probable Error

**9.** If r represents co-efficient of correlation between X and Y, $\sqrt{1-r^2}$ is known as
- (A) Co-efficient of variation
- (B) Co-efficient of determination
- (C) Co-efficient alienation
- (D) Co-efficient of association

**5.** క్రింది వానిలో వినియోగములో ధనాత్మక బహిర్గతమునకు ఉదాహరణగా దేనిని పేర్కొనవచ్చును ?
- (A) అంటు వ్యాధిగ్రస్తునికి టీకా
- (B) బస్‌లో సిగరెట్లు త్రాగడం
- (C) నూతన రహదారుల నిర్మాణము
- (D) రసాయన పరిశ్రమ నుండి వచ్చే పొగ

**6.** క్రింది వాని నుండి ఆడమ్ స్మిత్ ప్రతిపాదించిన నాలుగు పన్ను విధింపు నియమాలను గుర్తింపుము.
- (A) సమానత, ఉత్పాదకత, నిశ్చయత, సౌలభ్యము
- (B) సమానత, నిశ్చయత, సౌలభ్యము, ఆదా
- (C) సమానత, నిశ్చయత, సౌలభ్యత, వ్యాకోచత్వత
- (D) సమానత, వ్యాకోచత్వత, నిశ్చయత, వైవిధ్యత

**7.** సాంకేతిక పరిజ్ఞాన విరామ సిద్ధాంతమును రూపొందించిన వారు
- (A) కార్విస్
- (B) లిండర్
- (C) పోస్నర్
- (D) వెర్నన్

**8.** ప్రతిచయన విభాజనాల క్రమవిచనాలు అనగా
- (A) క్రమ దోషము
- (B) ప్రతిచయన దోషము
- (C) నిర్దేశిత దోషము
- (D) సంభావ్యత దోషము

**9.** r అనేది X మరియు Y సహసంబంధ గుణకమును తెలియజేసినట్లయితే $\sqrt{1-r^2}$ అనేది
- (A) విచరణ గుణకము
- (B) నిర్ధారక గుణకము
- (C) పరాధీన గుణకము
- (D) సంబంధ గుణకము

www.careers.aglasem.com

10. According to traditional theory of cost which of the following statement is correct ?

I) The vertical distance between Average Total Cost curve and Average Variable Cost Curve is equal to Average Fixed Cost

II) Marginal Cost Curve intersects Average Variable Cost and Average Total Cost curve from below

III) Average Fixed Cost curve is horizontal to 'X' axis

IV) Average Total Cost and Average Variable Cost Curves are 'U' shaped

**Codes :**

(A) I and II are correct

(B) I, II and III are correct

(C) I, II and IV are correct

(D) I, II, III and IV are correct

11. How does kinked demand curve analysis help to explain the price rigidity ? The firm will

I) Gain only a few additional consumers from a price reduction since the firm's competitors would also reduce the price.

II) Gain few additional consumers from a price reduction since the rivals would not follow it.

III) Lose many consumers if it raises its price since rivals would not follow it.

IV) Often find that MR = MC at the same output level even after costs are increased.

Which of the above statement is correct ?

**Codes :**

(A) Only I is correct

(B) I and III are correct

(C) I, III and IV are correct

(D) I, II, III and IV are correct

10. సంప్రదాయ వ్యయ సిద్ధాంతము ప్రకారము ఈ క్రింది వానిలో ఏది సరియైనది ?

I) మొత్తం సగటు వ్యయ రేఖ మరియు సగటు చర వ్యయ రేఖల మధ్య నిలువు దూరము సగటు స్థిర వ్యయ రేఖకు సమానము

II) ఉపాంత వ్యయ రేఖ సగటు చర వ్యయ రేఖను ఖండిస్తూ, సగటు మొత్తం వ్యయ రేఖను క్రింది నుండి ఖండించును

III) సగటు స్థిర వ్యయ రేఖ 'X' అక్షమునకు సమాంతరంగా ఉండును

IV) సగటు చర వ్యయ రేఖ మరియు మొత్తం సగటు వ్యయ రేఖ 'U' ఆకారంలో ఉండును

కోడ్స్ :

(A) I మరియు II సరియైనవి

(B) I, II మరియు III లు సరియైనవి

(C) I, II మరియు IV లు సరియైనవి

(D) I, II, III మరియు IV సరియైనవి

11. కింక్ డిమాండ్ వక్రరేఖ విశ్లేషణ ధర దృఢత్వమును వివరించుటకు ఏ విధంగా ఉపయోగపడును ?

I) సంస్థ యొక్క ఇతర పోటీదారులు కూడా ధరను తగ్గించడం వలన అదనంగా మరి కొంత మంది వినియోగదారులను పొందవచ్చును

II) సంస్థ యొక్క పోటీదారులు ధర తగ్గింపును అనుసరించకపోవడం వలన అదనంగా మరి కొంత మంది వినియోగదారులను పొందవచ్చును

III) సంస్థ ధర పెంచినపుడు ఇతర పోటీ సంస్థలు దానిని అనుసరించకపోవడం వలన కొంత మంది వినియోగదారులను కోల్పోవచ్చు

IV) వ్యయాలు పెరిగినప్పటికీ, ఉపాంత రాబడి మరియు ఉపాంత వ్యయాలు ఆ ఉత్పత్తి స్థాయి వద్ద తరచూ సమానముగా ఉండును.

పై వానిలో ఏది సరియైనదో గుర్తించుము.

కోడ్స్ :

(A) I మాత్రమే సరియైనది

(B) I మరియు III సరియైనవి

(C) I, III మరియు IV సరియైనవి

(D) I, II, III మరియు IV సరియైనవి

www.careers.aglasem.com

AglaSem Careers

**12.** Which of the following statements are true about the features of Keynesian Consumption function ?

I) Consumption depends on income

II) MPC is less than one but greater than zero

III) APC falls with the increase in income

IV) Consumption function is unstable even in the short run

**Codes :**

(A) I only correct

(B) I and II are correct

(C) I, II and III are correct

(D) I, II, III and IV are correct

**13.** Structural change development models are associated with

I) Arthur Lewis

II) John Fei and Gustav Ranis

III) Harrod, Domar

IV) Robert Solow

**Codes :**

(A) I and II correct

(B) II and IV correct

(C) I, II and III correct

(D) II, III and IV correct

**14.** The positive effects of International Trade are

I) Widening of markets

II) Increased consumption

III) Optimum allocation of resources

IV) Wider choice of commodities

**Codes :**

(A) I, III and IV are correct

(B) I, II and III are correct

(C) II, III and IV are correct

(D) I, II, III and IV are correct

**12.** క్రింది వానిలో ఏది కీన్స్ వినియోగ ఫల లక్షణమును కలిగి ఉన్నది ?

I) వినియోగము ఆదాయము పై ఆధారపడి ఉంటుంది.

II) ఉపాంత వినియోగ ప్రవృత్తి ఒకటి కంటే తక్కువగాను, శూన్యము కంటే ఎక్కువగా ఉండును

III) పెరుగుతున్న ఆదాయములో ఉపాంత వినియోగ ప్రవృత్తి క్షీణించును

IV) స్వల్పకాలంలో కూడా వినియోగ ఫలము అస్థిరంగా ఉండును

**కోడ్స్ :**

(A) I మాత్రమే సరియైనది

(B) I మరియు II సరియైనవి

(C) I, II మరియు III సరియైనవి

(D) I, II, III మరియు IV సరియైనవి

**13.** వ్యవస్థా పూర్వక మార్పులకు సంబంధించిన అభివృద్ధి నమూనా క్రింది వారిలో అభివృద్ధిపరచినవారు

I) ఆర్థర్ లూయిస్

II) జాన్ ఫై మరియు గుస్తవ్ రానిస్

III) హరాడ్, డోమార్

IV) రాబర్ట్ సోలో

**కోడ్స్ :**

(A) I మరియు II సరియైనవి

(B) II మరియు IV సరియైనవి

(C) I, II మరియు III సరియైనవి

(D) II, III మరియు IV సరియైనవి

**14.** అంతర్జాతీయ వర్తక ధనాత్మక ప్రభావము ఏది ?

I) మార్కెట్ల విస్తరణ

II) వినియోగంలో పెరుగుదల

III) అభిలషణీయ వనరుల వినియోగము

IV) వస్తువుల ఎంపికలో అధిక అవకాశాలు

**కోడ్స్ :**

(A) I, III మరియు IV సరియైనవి

(B) I, II మరియు III సరియైనవి

(C) II, III మరియు IV సరియైనవి

(D) I, II, III మరియు IV సరియైనవి

www.careers.aglasem.com

15. According to Wiseman and Peacock public expenditure increases in a

I) Smooth and continuous manner

II) Step-like manner

III) Smooth and discontinuous manner

**Codes :**

(A) I only

(B) II only

(C) Both I and II

(D) III only

16. The Stopler-Samuelson theorem analyses the effects of tariffs on

I) Production

II) Consumption

III) Income distribution

IV) Terms of trade

**Codes :**

(A) I only

(B) I and II

(C) III only

(D) III and IV

17. Among the following production levels of which of the crops have not increased after 1980s.

I) Jowar

II) Ragi

III) Wheat

IV) Rice

**Codes :**

(A) I and II

(B) II and III

(C) I and III

(D) III and IV

15. వైజ్‌మన్ మరియు పీకాక్ ప్రకారము ప్రభుత్వ వ్యయములో పెరుగుదల ఏ విధముగా నుండును ?

I) సాఫీగా మరియు నిరంతరాయంగా

II) సోపాన (మెట్లు) క్రమంలో

III) సాఫీగా మరియు అవాంతరాలతో

**కోడ్స్ :**

(A) I మాత్రమే

(B) II మాత్రమే

(C) I మరియు II

(D) III మాత్రమే

16. స్టాప్లర్ – శామ్యూల్సన్‌ల సిద్ధాంతము దిగువ వానిలో దేని పై సుంకాల ప్రభావమును విశ్లేషించును

I. ఉత్పత్తి

II. వినియోగము

III. ఆదాయ పంపిణీ

IV. వర్తక నిబంధనలు

**కోడ్స్ :**

(A) I మాత్రమే

(B) I మరియు II

(C) III మాత్రమే

(D) III మరియు IV

17. క్రింది పంటలలో దేని ఉత్పత్తిలో 1980 వ సంవత్సరము నుండి పెరుగుదల లేదు ?

I) జొన్న

II) రాగులు

III) గోధుమలు

IV) వరి

**కోడ్స్ :**

(A) I మరియు II

(B) II మరియు III

(C) I మరియు III

(D) III మరియు IV

www.careers.aglasem.com

18. Two regression lines Y on X and X on Y will co-incide when correlation co-efficient

I) $r = 0$

II) $r = -1$

III) $r = +1$

IV) $r = 0.5$

**Codes :**

(A) III only correct

(B) II and III are correct

(C) III and IV are correct

(D) I, III and IV are correct

**NOTE :** The following questions consists of two: One is known as Assertion (A) and other is known as Reason (R). Examine these two statements carefully and select the answer to these items using codes given below :

19. **Assertion (A) :** The cross elasticity of demand for Motor cycle and petrol is positive.

**Reason (R) :** Motor cycle and petrol are complementary goods.

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true but R is not the correct explanation of A

(C) A is true but R is false

(D) A is false but R is true

18. సహసంబంధ గుణక విలువ ఎంత ఉన్నప్పుడు, X పైన Y మరియు Y పైన X అను రెండు ప్రతిగమన రేఖలు విలీనమగును

I) $r = 0$

II) $r = -1$

III) $r = +1$

IV) $r = 0.5$

కోడ్స్ :

(A) III మాత్రమే సరియైనది

(B) II మరియు III సరియైనవి

(C) III మరియు IV సరియైనవి

(D) I, III మరియు IV సరియైనవి

నోట్ : క్రింది ప్రశ్నలు రెండు ప్రతిపాదనలను కలిగి ఉన్నవి. ఒకదానిని ప్రతిపాదన (A) గా రెండవ దానిని (R) హేతువుగా పేర్కొనడం జరిగింది. ఈ ప్రతిపాదనలను పరిశీలించి క్రింది కోడ్స్‌ను ఉపయోగించి జవాబులను ఎంపిక చేయుము.

19. ప్రతిపాదన (A) : మోటర్ సైకిల్ మరియు పెట్రోల్‌ల మధ్య గల జాత్యంతర డిమాండ్ ధనాత్మకంగా ఉండును.

హేతువు (R) : మోటర్ సైకిల్ మరియు పెట్రోల్ పూరక వస్తువులు.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ సరియైనవే R, A కు సరియైన వివరణ

(B) A మరియు R రెండూ సరియైనవే కాని R, A కు సరియైన వివరణ కాదు

(C) A సరియైనదే కాని R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు కాని R సరియైనది

www.careers.aglasem.com

AglaSem Careers

20. **Assertion (A)** : According to Keynes money wage is relatively flexible in the short run.

**Reason (R)** : Keynes argues that workers do not realize money illusion.

**Codes :**

(A) Both A and R are correct, R is the correct explanation for A

(B) Both A and R are correct, R is not the correct explanation for A

(C) A is correct R is false

(D) A is false R is correct

21. **Assertion (A)** : Monetary policy is preferred to fiscal policy to achieve external equilibrium.

**Reason (R)** : Monetary policy acts both on current and capital accounts of balance of payments.

**Codes** :

(A) Both A and R are correct and R is the correct explanation of A

(B) Both A and R are correct, R is not the correct explanation of A

(C) A is true R is false

(D) A is false R is true

20. **ప్రతిపాదన (A) :** కీన్స్ ప్రకారము స్వల్పకాలము నందు ద్రవ్య వేతనము సాపేక్ష సరళత్వమును కలిగి ఉండును.

**హేతువు (R) :** కీన్స్ ప్రకారము శ్రామికులు ద్రవ్య భ్రాంతిని గుర్తించలేరు.

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ సరియైనవే R, A కు యొక్క సరియైన వివరణ

(B) A మరియు B రెండూ సరియైనవే, R, A కు సరియైన వివరణ కాదు

(C) A సరియైనది కాని R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు కాని R సరియైనది

21. **ప్రతిపాదన (A) :** విదేశీ చెల్లింపుల సమతౌల్యమును సాధించడంలో కోశ విధానము కన్నా ద్రవ్య విధానము ప్రాధాన్యత కలదు.

**హేతువు (R) :** ద్రవ్య విధానము విదేశీ చెల్లింపుల ఖాతాలోని వర్తమాన (కరెంట్) మరియు మూలధన ఖాతాలపై పనిచేయును.

**కోడ్స్ :**

(A) A మరియు R రెండూ సరియైనవే, R, A కు సరియైన వివరణ

(B) A మరియు R రెండూ సరియైనవే కాని R, A యొక్క సరియైన వివరణ కాదు

(C) A సరియైనది R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

www.careers.aglasem.com

22. **Assertion (A)** : The determinants of growth in Harrod Model are S $\left(S/Y\right)$ and C $\left(\frac{\Delta Y}{\Delta K}\right)$.

**Reason (R)** : Determinants of natural growth are growth of labour force and growth of technical progress.

**Codes** :

(A) Both A and B are true, R is the correct explanation of A

(B) Both A and B are true, R is not correct explanation of A

(C) A is true R is false

(D) A is false R is true

23. **Assertion (A)** : Normally, a government does not repudiate its debt.

**Reason (R)** : Repudiation will not shake the confidence of the creditors.

**Codes** :

(A) Both A and R true, R is the correct explanation for A

(B) Both A and R true, R is not the correct explanation for A

(C) A is true, R is false

(D) A is false, R is true

www.careers.aglasem.com

22. ప్రతిపాదన **(A)** : హారాడ్ వృద్ధి నమూనాలో S $\left(S/Y\right)$ మరియు C $\left(\frac{\Delta Y}{\Delta K}\right)$ అనేవి నిర్ణాయక అంశాలుగా పేర్కొనబడినవి.

హేతువు **(R)** : సహజ వృద్ధి నిర్ణాయక అంశాలుగా శ్రామికుల వృద్ధి మరియు సాంకేతిక వృద్ధులను పరిగణించారు.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ సరియైనవి R, A యొక్క సరియైన వివరణ

(B) A మరియు R రెండూ సరియైనవి R, A కు సరియైన వివరణ కాదు

(C) A సరియైనది R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

23. ప్రతిపాదన **(A)** : సాధారణముగా ప్రభుత్వము ఋణచెల్లింపులను తిరస్కరించలేదు.

హేతువు **(R)** : ఋణ చెల్లింపులను తిరస్కరించక పోవడం పరపతిదారుల విశ్వసనీయతను సడలించలేదు.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ సరియైనవి R, A కు సరియైన వివరణ

(B) A మరియు R సరియైనవి R, A యొక్క సరియైన వివరణ కాదు

(C) A సరియైనది మరియు R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

AglaSem Careers

24. **Assertion (A) :** The budget is both a backward and forward looking account.

**Reason (R) :** The budget contains three types of figures – the actuals for the preceding year, the revised estimates of the current year and the budget estimates of the following year.

**Codes :**

(A) Both A and R are correct, R is the correct explanation for A

(B) Both A and R are correct, R is not the correct explanation for A

(C) A is true R is false

(D) A is false R is true

25. **Assertion (A) :** India's Foreign Trade was liberalized in India in 1991.

**Reason (R) :** The then trade policy led to corruption and inefficiency.

**Codes :**

(A) Both A and R are true, R is the correct explanation of A

(B) Both A and R are true, R is not the correct explanation of A

(C) A is true R is false

(D) A is false R is true

24. ప్రతిపాదన **(A) :** ముందు, వెనక చూపుతో తయారు చేయబడిన ఖాతాగా బడ్జెట్ ను చెప్పవచ్చు

హేతువు **(R) :** బడ్జెట్‌లో మూడు రకాల గణాంకాలు ఉండును. గత సంవత్సర వాస్తవిక సంఖ్యలు, వర్తమాన సంవత్సర సవరించిన అంచనాలు మరియు రాబోయె సంవత్సర బడ్జెట్ అంచనాలు.

కోడ్స్ :

(A) A మరియు R సరియైనవి R,A యొక్క సరియైన వివరణ

(B) A మరియు R సరియైనవి R,A యొక్క సరియైన వివరణకాదు

(C) A సరియైనది R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

25. ప్రతిపాదన **(A) :** 1991 వ సంవత్సరము నుండి భారతదేశ విదేశీ వాణిజ్యమందు సరళీకరణ ప్రక్రియ ప్రారంభించబడింది.

హేతువు **(R) :** అప్పటి వాణిజ్య విధానము అవినీతికి, అసమర్థతకు దారితీసింది.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ సరియైనవి R, A కు సరియైన వివరణ

(B) A మరియు R సరియైనవి R, A కు సరియైన వివరణ కాదు

(C) A సరియైనది R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

www.careers.aglasem.com

AglaSem Careers

26. **Assertion (A)** : Indian economy emerged as dualistic economy.

**Reason (R)** : Growth with distributive justice is achieved in India.

**Codes :**

(A) Both A and R are true, R is the correct explanation of A

(B) Both A and R are true, R is not the correct explanation of A

(C) A is true R is false

(D) A is false R is true

27. **Assertion (A) :** An unbiased random sample can portray the traits of the population.

**Reason (R) :** Every population has characteristic properties with limited variation.

**Codes :**

(A) A is true but R is false

(B) A is false but R is true

(C) Both A and R are true, R is the correct explanation for A

(D) Both A and R are true, R is not the correct explanation for A

**NOTE** : Sequencing type : (**28-36**).

28. Arrange the following economists in the chronological order of their contribution to cardinal utility theory of demand.

I) Marshall II) Jevons

III) Walras IV) Gassen

**Codes :**

(A) IV, II, III and I

(B) IV, III, II and I

(C) I, IV, II and III

(D) II, I, IV and III

26. ప్రతిపాదన **(A) :** భారతదేశము ద్వంద్వ ఆర్థిక వ్యవస్థగా రూపొందినది.

హేతువు **(R) :** భారతదేశమునందు వృద్ధి మరియు ఆర్థిక పంపిణీలో సమన్యాయము సాధించబడింది.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ సరియైనది R, A యొక్క సరియైన వివరణ

(B) A మరియు R రెండూ సరియైనవే R, A యొక్క సరియైన వివరణ కాదు

(C) A సరియైనది R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

27. ప్రతిపాదన **(A) :** పక్షపాతరహిత యాదృచ్ఛిక ప్రతిచయనల ఒక జనాభాలోని గుణాలను చూపించగలదు.

హేతువు **(R) :** పరిమిత విస్తృతిలో ప్రతీ జనాభా లక్షణాలను కలిగి ఉంటుంది.

కోడ్స్ :

(A) A సరియైనది R సరియైనది కాదు

(B) A సరియైనది కాదు R సరియైనది

(C) A మరియు R సరియైనది, R,A యొక్క సరియైన వివరణ

(D) A మరియు R సరియైనది, R,A యొక్క సరియైన వివరణ కాదు

గమనిక : వరస క్రమానికి సంబంధించినది **(28-36)**.

28. ప్రయోజన డిమాండ్ సిద్ధాంతమును రూపొందించిన అర్థశాస్త్రవేత్తలను క్రమ పద్ధతిలో అమర్చుము.

I) మార్షల్ II) జీవాన్స్

III) వాల్రస్ IV) గాసన్

కోడ్స్ :

(A) IV, II, III మరియు I

(B) IV, III, II మరియు I

(C) I, IV, II మరియు III

(D) II, I, IV మరియు III

www.careers.aglasem.com

**29.** Arrange the following in the ascending order of the co-efficient of price elasticity of demand.

I) Demand curve which is parallel to vertical axis

II) Demand curve which is parallel to horizontal axis

III) Demand curve which has the slope of rectangular hyperbola

IV) Demand curve which is relatively in elastic

**Codes :**

(A) I, III, IV and II
(B) I, IV, III and II
(C) I, II, IV and III
(D) II, I, III and IV

**30.** Arrange the following consumption functions in the decending order of their multiplier value.

I) C = 800 + 0.75Y
II) C = 500 + 0.5Y
III) C = 900 + 0.9Y
IV) C = 100 + 0.25Y

**Codes :**

(A) III, I, II and IV (B) III, II, IV and I
(C) II, III, I and IV (D) II, I, III and IV

**31.** Identify the measures of development from the following :

I) Gross National Income
II) Percapita Income
III) Changes in production and employment
IV) Gini co-efficient

**Codes :**

(A) I and II (B) I and III
(C) I, II and III (D) II, III and IV

**29.** వివిధ ధర డిమాండ్ వ్యాకోచ గుణకములను ఆరోహణ క్రమాన్ని సూచించే కోడ్‌ను ఎంపిక చేయుము.

I) ధర రేఖ సమాంతరముగా ఉన్న డిమాండ్ రేఖ

II) పరిమాణ రేఖకు సమాంతరముగా ఉన్న డిమాండ్ రేఖ

III) లంబ అతి పరావలయము రూపములో ఉన్న డిమాండ్ రేఖ

IV) సాపేక్ష అవ్యాకోచ డిమాండ్ రేఖ

**కోడ్స్ :**

(A) I, III, IV మరియు II
(B) I, IV, III మరియు II
(C) I, II, IV మరియు III
(D) II, I, III మరియు IV

**30.** ఈ క్రింది వినియోగ ఫలాలను వాటి గుణక విలువలననుసరించి అవరోహణ క్రమంలో వ్రాయుము.

I) C = 800 + 0.75Y
II) C = 500 + 0.5Y
III) C = 900 + 0.9Y
IV) C = 100 + 0.25Y

**కోడ్స్ :**

(A) III, I, II మరియు IV
(B) III, II, IV మరియు I
(C) II, III, I మరియు IV
(D) II, I, III మరియు IV

**31.** క్రింద ఇవ్వబడిన వాని నుండి అభివృద్ధి కొలమానములను గుర్తించుము.

I) స్థూల జాతీయాదాయము
II) తలసరి ఆదాయము
III) ఉత్పత్తి మరియు ఉద్యోగితలలో మార్పు
IV) గినీ గుణకము

**కోడ్స్ :**

(A) I మరియు II (B) I మరియు III
(C) I, II మరియు III (D) II, III మరియు IV

www.careers.aglasem.com

AglaSem Careers

32. Arrange the following growth economists in the chronological order of development of their theories.

I) Ragnar Nurkse
II) Rosenstein Rodan
III) Leibenstein
IV) Harrod

**Codes :**
(A) II, IV, I and III
(B) I, II, III and IV
(C) IV, III, II and I
(D) III, II, I and IV

33. Arrange the following state taxes in the ascending order of their revenue importance.

I) State Excise Duties
II) General Sales tax
III) Taxes on vehicles
IV) Stamps and Registration charges

**Codes :**
(A) IV, III, I and II
(B) IV, III, II and I
(C) I, II, III and IV
(D) I, II, IV and III

34. Arrange the following incidences in the International Monetary System in chronological order.

I) Introduction of SDRs
II) Breakdown of Brettonwoods system
III) Smithsonian Agreement
IV) Floating of major international currencies

**Codes :**
(A) I, II, III and IV
(B) II, III, IV and I
(C) III, IV, I and II
(D) IV, III, II and I

32. క్రింద ఇవ్వబడిన వృద్ధి అర్థశాస్త్ర వేత్తలను వారి వారి సిద్ధాంతాల అభివృద్ధి క్రమమును బట్టి వరుసక్రమంలో వ్రాయుము.

I) రాగ్నర్ నర్క్స్
II) రోసెన్‌స్టీన్ రోడాన్
III) లెబెన్‌స్టీన్
IV) హారాడ్

కోడ్స్ :
(A) II, IV, I మరియు III
(B) I, II, III మరియు IV
(C) IV, III, II మరియు I
(D) III, II, I మరియు IV

33. దిగువ పేర్కొన్న రాష్ట్ర పన్నులను వాటి రాబడి ప్రాధాన్యత ఆధారంగా క్రమ పద్ధతిలో అమర్చుము.

I) రాష్ట్ర ఎక్సైజ్ సుంకం
II) సాధారణ వాణిజ్య పన్ను
III) వాహనాలపై విధించే పన్ను
IV) స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ పన్నులు

కోడ్స్ :
(A) IV, III, I మరియు II
(B) IV, III, II మరియు I
(C) I, II, III మరియు IV
(D) I, II, IV మరియు III

34. అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థలో సంభవించిన క్రింది సంఘటనలను వరుస క్రమంలో అమర్చుము.

I) S.D.R. లను ప్రవేశపెట్టుట
II) బ్రెటన్‌ఉడ్స్ వ్యవస్థ విచ్ఛిన్నము
III) స్మిత్‌సోనియన్ ఒడంబడిక
IV) ప్రముఖ అంతర్జాతీయ కరెన్సీలను మార్కెట్ పరం చేయడం

కోడ్స్ :
(A) I, II, III మరియు IV
(B) II, III, IV మరియు I
(C) III, IV, I మరియు II
(D) IV, III, II మరియు I

www.careers.aglasem.com

AglaSem Careers

**35.** Free International trade takes place under

I) Preferential Trading Arrangement

II) Free Trade Area

III) Customs Union

IV) Common Market

**Codes :**

(A) I, II and III

(B) II, III and IV

(C) I, III and IV

(D) I and II

**36.** Arrange the steps in order to test the significance of the population regression coefficient.

I) Compute the test statistic value with degrees of freedom

II) Compare the calculated value with the critical value

III) Calculate the sample regression coefficient and its standard error

IV) Arrive at the test result

**Codes :**

(A) I, II, III, IV

(B) I, III, II, IV

(C) III, I, II, IV

(D) III, II, I, IV

**35.** అంతర్జాతీయ స్వేచ్ఛా వ్యాపారము క్రింది ఏ పరిస్థితిలో సంభవము ?

I) వాణిజ్య ప్రాధాన్యతా చర్యలు

II) స్వేచ్ఛా వాణిజ్య ప్రాంతము

III) కస్టమ్స్ యూనియన్

IV) కామన్ మార్కెట్

**కోడ్స్ :**

(A) I, II మరియు III

(B) II, III మరియు IV

(C) I, III, మరియు IV

(D) I మరియు II

**36.** జనాభా ప్రతిగమన గణక సార్థకతను పరీక్షించటంలోని సోపానాలను వరుసక్రమంలో అమర్చుము.

I) స్వాతంత్ర్య పరిధిలో పరీక్షా సాంఖ్యక విలువను గణించడం

II) లెక్కించిన విలువను క్లిష్టవిలువతో పోల్చడం

III) ప్రతిచయన ప్రతిగమన గుణకాన్ని దాని క్రమ దోషాన్ని లెక్కించడం

IV) పరీక్షా ఫలితాన్ని నిర్ధారించడం

**కోడ్స్ :**

(A) I, II, III, IV

(B) I, III, II, IV

(C) III, I, II, IV

(D) III, II, I, IV

www.careers.aglasem.com

AglaSem Careers

**NOTE :** Match List-I with List-II and select the correct answer from the codes given below :

**37.**

| **List – I** | **List – II** |
|---|---|
| a. Perfect competition | 1. Collusion of firms |
| b. Monopoly | 2. Excess capacity |
| c. Monopolistic competition | 3. Uniform price |
| d. Oligopoly | 4. Blocked entry |

**Codes :**

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (A) | 2 | 4 | 3 | 1 |
| (B) | 3 | 4 | 2 | 1 |
| (C) | 3 | 1 | 2 | 4 |
| (D) | 2 | 1 | 3 | 4 |

**38.** Match the following :

| **List – I** (Consumption Function (c) Investment Level | **List – II** Equilibrium National Income |
|---|---|
| a. C = 200+0.8y and I = 500 | 1. 4,000 |
| b. C = 200+0.9y and I = 600 | 2. 4,400 |
| c. C = 100+0.75y and I = 1000 | 3. 3,500 |
| d. C = 1000+0.5y and I = 1000 | 4. 8,000 |

**Codes :**

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 2 | 1 |
| (B) | 3 | 2 | 1 | 4 |
| (C) | 4 | 3 | 1 | 2 |
| (D) | 3 | 4 | 2 | 1 |

**గమనిక :** రెండు జాబితాలలో వివిధ అంశాలు ఇవ్వబడ్డాయి, మొదటి జాబితాలోని అంశాలను రెండో జాబితాలోని అంశాలతో జతపరచుము

**37.**

| **జాబితా – I** (మార్కెట్ స్వరూపము) | **జాబితా – II** (పర్యవసానము) |
|---|---|
| a. పరిపూర్ణ పోటీ మార్కెట్ | 1. కుట్రపూరిత పరిశ్రమలకలయిక |
| b. ఏకస్వామ్యము | 2. అధిక సామర్థ్యము |
| c. ఏకస్వామ్య పోటీ మార్కెట్ | 3. ఏకీకృత ధర |
| d. పరిమిత స్వామ్యము | 4. ప్రవేశ నిరోధము |

కోడ్స్ :

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (A) | 2 | 4 | 3 | 1 |
| (B) | 3 | 4 | 2 | 1 |
| (C) | 3 | 1 | 2 | 4 |
| (D) | 2 | 1 | 3 | 4 |

**38.** జతపరచుము.

| **జాబితా – I** (వినియోగ ఫలము (c) పెట్టుబడి స్థాయి) | **జాబితా – II** (సమతౌల్య జాతీయాదాయము) |
|---|---|
| a. C = 200+0.8y మరియు I = 500 | 1. 4,000 |
| b. C = 200+0.9y మరియు I = 600 | 2. 4,400 |
| c. C = 100+0.75y మరియు I = 1000 | 3. 3,500 |
| d. C = 1000+0.5y మరియు I = 1000 | 4. 8,000 |

కోడ్స్ :

| | **a** | **b** | **c** | **d** |
|---|---|---|---|---|
| (A) | 4 | 3 | 2 | 1 |
| (B) | 3 | 2 | 1 | 4 |
| (C) | 4 | 3 | 1 | 2 |
| (D) | 3 | 4 | 2 | 1 |

www.careers.aglasem.com

AglaSem Careers

39. Match the following :

| List – I | List – II |
|---|---|
| a. Harrod-Domar Model | 1. Input-output Model |
| b. Mahalonabis Model | 2. Shadow price |
| c. Leontif Model | 3. One sector analysis |
| d. Cost-Benefit analysis | 4. Two sector analysis |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 1 | 2 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 1 | 2 | 3 | 4 |
| (D) | 1 | 4 | 3 | 2 |

40. Match the following :

| List – I | List – II |
|---|---|
| a. Adam Smith | 1. Balanced budget multiplier |
| b. Peter A. Phyrr | 2. Balanced budget |
| c. J.M. Keynes | 3. Zero based budget |
| d. Treggve Haavelmo | 4. Unbalanced budget |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 2 | 3 | 4 | 1 |
| (D) | 3 | 4 | 1 | 2 |

39. జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. హరాడ్–డోమార్ నమూనా | 1. ఉత్పత్తి–ఉత్పాదకాల విశ్లేషణ |
| b. మహలానోబిస్ నమూనా | 2. ఛాయా ధరలు |
| c. లియోంటీఫ్ నమూనా | 3. ఏక రంగ విశ్లేషణ |
| d. వ్యయ లాభ విశ్లేషణ | 4. రెండు రంగాల విశ్లేషణ |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 3 | 4 | 1 | 2 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 1 | 2 | 3 | 4 |
| (D) | 1 | 4 | 3 | 2 |

40. జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. ఆడమ్ స్మిత్ | 1. సంతులిత బడ్జెట్ గుణకము |
| b. పీటర్ ఎ. ఫైర్ | 2. సంతులిత బడ్జెట్ |
| c. జె. ఎమ్. కీన్స్ | 3. శూన్య ఆధారిత బడ్జెట్ |
| d. ట్రిగ్వే హావెల్మో | 4. అసంతులిత బడ్జెట్ |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 2 | 1 |
| (C) | 2 | 3 | 4 | 1 |
| (D) | 3 | 4 | 1 | 2 |

www.careers.aglasem.com

AglaSem Careers

**41.** Match the following :

| List – I | List – II |
|---|---|
| a. Availability theory | 1. Vernon |
| b. Product cycle theory | 2. Kranis |
| c. Preference similarity theory | 3. Posner |
| d. Imitation gap theory | 4. Linder |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 4 | 1 | 3 | 2 |

**42.** Which one of the following is not correctly matched ?

(A) ASEAN : 1967

(B) NAFTA : 1994

(C) EEC : 1957

(D) SAARC : 1975

**43.** Match the following :

| List – I | List – II |
|---|---|
| a. Lead Bank Scheme | 1. 1969 |
| b. Service Area Approach | 2. 1987 |
| c. Regional Rural Banks | 3. 1975 |
| d. NABARD | 4. 1982 |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 3 | 2 | 1 | 4 |
| (D) | 4 | 1 | 2 | 3 |

**41.** జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. లభ్యతా సిద్ధాంతము | 1. వెర్నన్ |
| b. వస్తు చక్ర సిద్ధాంతము | 2. క్రేనిస్ |
| c. ప్రాధాన్యత సామ్యతా సిద్ధాంతము | 3. పోస్నర్ |
| d. అనుకరణ విరామ సిద్ధాంతము | 4. లిండర్ |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 4 | 2 | 3 |
| (B) | 2 | 3 | 1 | 4 |
| (C) | 2 | 1 | 4 | 3 |
| (D) | 4 | 1 | 3 | 2 |

**42.** క్రింది వాటిలో ఏది సరిగా జతపరచబడలేదో గుర్తించుము ?

(A) ASEAN : 1967

(B) NAFTA : 1994

(C) EEC : 1957

(D) SAARC : 1975

**43.** క్రింది వాటిని జతపరుచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. లీడ్ బ్యాంకు పథకము | 1. 1969 |
| b. సేవాప్రాంత విధానము | 2. 1987 |
| c. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు | 3. 1975 |
| d. నబార్డ్ (NABARD) | 4. 1982 |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 2 | 3 | 4 | 1 |
| (C) | 3 | 2 | 1 | 4 |
| (D) | 4 | 1 | 2 | 3 |

www.careers.aglasem.com

AglaSem Careers

**44.** Match the following :

| List – I | List – II |
|---|---|
| a. Binomial distribution | 1. Laplace |
| b. Normal curve | 2. R.A. Fisher |
| c. ANOVA | 3. Pascal |
| d. Probability | 4. K.F. Gauss |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 1 | 2 |
| (C) | 3 | 4 | 2 | 1 |
| (D) | 2 | 1 | 4 | 3 |

**45.** Match the following :

| List – I | List – II |
|---|---|
| a. P (Type I Error) | 1. Rejecting a true hypothesis |
| b. 1-P (Type II Error) | 2. Not rejecting a false hypothesis |
| c. 1-P (Type I Error) | 3. Level of significance |
| d. Type II error | 4. Power of the test |
| | 5. Level of confidence |

**Codes :**

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 5 | 3 | 4 | 1 |
| (B) | 3 | 4 | 5 | 2 |
| (C) | 5 | 4 | 3 | 2 |
| (D) | 4 | 3 | 5 | 1 |

**44.** జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. ద్విపద విభాజనము | 1. లాప్లేస్ |
| b. సాధారణ వక్రరేఖ | 2. R.A. ఫిషర్ |
| c. ANOVA | 3. పాస్కల్ |
| d. సంభావ్యత | 4. కె. ఎఫ్. గాస్ |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 1 | 2 | 3 | 4 |
| (B) | 4 | 3 | 1 | 2 |
| (C) | 3 | 4 | 2 | 1 |
| (D) | 2 | 1 | 4 | 3 |

**45.** జతపరచుము.

| జాబితా – I | జాబితా – II |
|---|---|
| a. P (I వ రకం దోషము) | 1. వాస్తవ పరికల్పనను తిరస్కరించడం |
| b. 1-P (II వ రకం దోషము) | 2. సరికాని పరికల్పనను తిరస్కరించకపోవడం |
| c. 1-P (I వ రకం దోషము) | 3. ప్రాముఖ్యత స్థాయి |
| d. II వ రకం దోషము | 4. పరీక్ష శక్తి |
| | 5. విశ్వసనీయత శక్తి |

కోడ్స్ :

| | a | b | c | d |
|---|---|---|---|---|
| (A) | 5 | 3 | 4 | 1 |
| (B) | 3 | 4 | 5 | 2 |
| (C) | 5 | 4 | 3 | 2 |
| (D) | 4 | 3 | 5 | 1 |

www.careers.aglasem.com

AglaSem Careers

Read the passage and write answers for Q. No. **46 to 50.**

Reviving investment, essential for growth of jobs and income, requires a three-pronged approach that works through improving India's long-term growth prospects. First government must ensure low inflation by putting in place a framework for monetary policy, fiscal consolidation, and food market reforms. Second, it must put public finances on a sustainable path through tax and expenditure reform. Tax reform requires a GST, DTC, and more predictable tax administration. Expenditure reforms must focus on public goods, new designs for subsidy programmes, and mechanisms for accountability. India requires the legal and regulatory frameworks for a market economy. This requires repealing the old legacy laws and creating state capacity to address market failures. [Economic Survey: 2013-14, P. 29].

**46.** The immediate method of creating additional employment in Indian Economy is

(A) Ensuring low inflation

(B) Lowering interest rates

(C) Additional Government spending

(B) Raising investment

**47.** Identify the important three-pronged strategies for reviving the investment in Indian Economy.

I) Low inflation

II) Tax and expenditure reforms

III) Overcoming market failures

IV) Reform of Legal and Regulatory frame works

V) Introduction of GST and DTC

**Codes :**

(A) I, II, III

(B) II, III, IV

(C) I, II, IV

(D) III, IV, V

ఈ దిగువ నివ్వబడిన వ్యాసమును చదివి **(46 – 50)** ప్రశ్నలకు సమాధానాలిమ్ము :

భారతదేశ దీర్ఘకాలిక వృద్ధిని మెరుగుపరచడానికి, పెట్టుబడుల పునరుద్ధరణ, ఆదాయ, ఉద్యోగిత వృద్ధి అవసరము ; ఇందుకు గాను త్రిముఖ వ్యూహమును అనుసరించవలసియున్నది. అందుకు ద్రవ్యోల్బణమును అల్పస్థాయిలో ఉంచుటకుగాను మొదటగా ద్రవ్య విధానము, కోశ ఏకీకరణ మరియు ఆహార మార్కెట్ సంస్కరణలు అమలుపరచవలసి ఉన్నది. అదే విధంగా రెండవ ముఖ్యమైనది, ప్రభుత్వ విత్త నిర్వహణ సామర్థ్యాన్ని పెంపొందించుటకు అవసరమైన వ్యయాన్ని పన్నులవిధానాన్ని అమలు చేయవలసి ఉంది. పన్నుల సంస్కరణలు ప్రధానంగా సాధారణ సేవా పన్ను (GST) ప్రత్యక్ష పన్నుల నిబంధనావళిని రూపొందించడంతో బాటు పన్నుల పరిపాలనా విధానమును సరళతరం చేయవలసి ఉంది. వ్యయ సంస్కరణలు ప్రధానంగా ప్రజావస్తువులు, సబ్సిడీ పథకాలకు కొత్త రూపమును ఇస్తూ, వ్యవస్థలో మరింత బాధ్యతాయుతత్వాన్ని పెంపొందించవలసి ఉన్నది. భారతదేశ మార్కెట్ వ్యవస్థను పటిష్ఠపరచుటకై చట్టపరమైన, క్రమబద్ధీకరణ వ్యవస్థలను రూపొందించవలసి యున్నది. ఈ అంశాల అమలుకై పాత చట్టాలను, క్రొత్త వాటితో పూరించవలసి ఉన్నది. అంతేగాకుండా మార్కెట్ వైఫల్యాలను అధిగమించడానికి ప్రభుత్వ సామర్థ్యమును పెంచవలసియున్నది.

[Economic Survey: 2013-14, P. 29].

**46.** భారత ఆర్థిక వ్యవస్థలో అదనపు ఉద్యోగ కల్పనకు కావలసిన తక్షణ అంశము

(A) ద్రవ్యోల్బణము తక్కువగా ఉండేటట్లు చూడటం

(B) వడ్డీ రేట్లను తగ్గించడం

(C) అదనపు ప్రభుత్వ ఖర్చు

(D) పెట్టుబడిని పెంచడం

**47.** భారత ఆర్థిక వ్యవస్థలో పెట్టుబడుల పునరుద్ధరణకై అనుసరించాల్సిన మూడు ప్రధాన వ్యూహాలేమిటి ?

I) అల్పద్రవ్యోల్బణ

II) పన్నులు, మరియు వ్యయ సంస్కరణలు

III) మార్కెట్ వైఫల్యాలను అధిగమించడం

IV) చట్టపరమైన మరియు క్రమబద్ధీకరణ వ్యవస్థ సంస్కరణలు

V) సాధారణ సేవా పన్ను (GST) మరియు ప్రత్యక్ష పన్నుల నిబంధనావళిని (DTC) ప్రవేశ పెట్టుట

కోడ్స్ :

(A) I, II, III
(B) II, III, IV
(C) I, II, IV
(D) III, IV, V

www.careers.aglasem.com

AglaSem Careers

48. **Assertion (A) :** Food inflation is high in India.

**Reason (R) :** The Government has not yet introduced reforms in food market.

**Codes :**

(A) Both A and R are true and R is the correct explanation of A

(B) Both A and R are true, but R is not the correct explanation of A

(C) A is true R is false

(D) A is false R is true

49. Low inflation rate can be ensured in the economy by

I) Increasing rate of interest

II) Decreasing rate of interest

III) Increasing Government expenditure

IV) Decreasing Government expenditure

**Codes :**

(A) I and II

(B) II and III

(C) III and IV

(D) I and IV

50. Expenditure reforms do not imply

(A) Provision of more public goods

(B) Increasing subsidy

(C) Decreasing subsidy

(D) Ensuring accountability

www.careers.aglasem.com

48. ప్రతిపాదన **(A) :** భారతదేశములో ఆహార ద్రవ్యోల్బణము అధికముగా ఉన్నది.

హేతువు **(R) :** ప్రభుత్వము ఆహార మార్కెట్ల సంస్కరణలను ఇప్పటి వరకు ప్రవేశపెట్టలేదు.

కోడ్స్ :

(A) A మరియు R రెండూ సరియైనవే, R, A యొక్క సరియైన వివరణ

(B) A మరియు R రెండూ సరియైనవే, R, A యొక్క సరియైన వివరణ కాదు

(C) A సరియైనది R సరియైనది కాదు

(D) A సరియైనది కాదు R సరియైనది

49. తక్కువ ద్రవ్యోల్బణాన్ని సాధించడానికి కావలసిన చర్యలు

I) వడ్డీ రేటును పెంచుట

II) వడ్డీ రేటును తగ్గించడం

III) ప్రభుత్వ వ్యయమును పెంచడం

IV) ప్రభుత్వ వ్యయమును తగ్గించడం

కోడ్స్ :

(A) I మరియు II

(B) II మరియు III

(C) III మరియు IV

(D) I మరియు IV

50. క్రింది వానిలో వ్యయ సంస్కరణలకు వర్తించనిది ఏది ?

(A) అధిక ప్రజా వస్తువుల కల్పన

(B) సబ్సిడీలను పెంచడం

(C) సబ్సిడీలను తగ్గించడం

(D) బాధ్యతాయుతను సాధించడం

# APSET – 2018

# Key

## Subject: (06) Economics

## PAPER - II

| Q.No | Ans. | Q.No. | Ans. | Q.No. | Ans. | Q.No. | Ans. | Q.No. | Ans. |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | C | 21 | D | 41 | B | 61 | Add | 81 | C |
| 2 | B | 22 | C | 42 | D | 62 | D | 82 | A |
| 3 | C | 23 | D | 43 | D | 63 | A | 83 | A |
| 4 | C | 24 | B | 44 | B | 64 | B | 84 | B |
| 5 | B | 25 | A | 45 | A | 65 | B | 85 | A |
| 6 | B | 26 | C | 46 | B | 66 | C | 86 | A |
| 7 | B | 27 | D | 47 | A | 67 | D | 87 | C |
| 8 | C | 28 | A | 48 | D | 68 | B | 88 | B |
| 9 | C | 29 | C | 49 | A | 69 | A | 89 | D |
| 10 | C | 30 | D | 50 | A | 70 | B | 90 | C |
| 11 | A | 31 | C | 51 | A | 71 | C | 91 | A |
| 12 | C | 32 | A | 52 | A | 72 | C | 92 | D |
| 13 | C | 33 | C | 53 | A | 73 | A | 93 | A |
| 14 | B | 34 | A | 54 | A | 74 | A | 94 | C |
| 15 | D | 35 | C | 55 | A | 75 | D | 95 | A |
| 16 | C | 36 | A | 56 | A | 76 | C | 96 | B |
| 17 | A | 37 | C | 57 | C | 77 | C | 97 | A |
| 18 | C | 38 | C | 58 | C | 78 | A | 98 | A |
| 19 | C | 39 | D | 59 | B | 79 | B | 99 | B |
| 20 | D | 40 | A | 60 | B | 80 | B | 100 | B |